క్లుప్తంగా

జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ సమావేశం

హుజూర్‌నగర్ : జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు సమావేశం ఆదివారం పట్టణంలోని న్యూ లైఫ్ చర్చిలో నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ మైనార్టీ అడ్వైజర్ విజయకుమార్ విల్సన్ బిషప్ సమక్షంలో పాస్టర్ గడ్డం డేవిడ్ రాజును బిషప్‌గా అభిషేకించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గ నాయకులు సామియేలు, ఝోషయా, సుధాకర్, మేడిపాల్, రవికాంత్, దేవదానం, అమోస్, పలువురు పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.

అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ

నడిగూడెం : సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేయనున్నట్లు ఆ పార్టీ నల్లగొండ పార్లమెంట్ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల మానిటరింగ్ కమిటీ చైర్మన్, జిల్లా మన్‌కీ బాత్ ప్రోగ్రాం కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గ్రామంలో లబ్ధి పొందుతున్నారన్నారు. రెండేళ్లుగా గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయపకపోవడంతో నిర్వహణ కష్టంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతోనే ఎన్నికలకు ప్రజల్లోకి వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు.

సీపీఎం అభ్యర్థులను గెలిపించండి

నడిగూడెం : సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థుల గెలుపునకు కృషిచేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని బృందావనపురంలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జెట్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌ల బరిలో బృందావనపురం, కరివిరాల, కాగితరామచంద్రాపురం, వల్లాపురం, రత్నవరం, రామాపురం, సిరిపురం ఎంపీటీసీ స్థానాలతో పాటు, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో తమ అభ్యర్థులను నిలబెట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ వైస్‌ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, బృందావనపురం మాజీ సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్, చాపల బిక్షం, బొడ్డు వెంకటనారాయణ, ముసుకు వీరస్వామి, సత్యనారాయణ, చందర్‌రావు, రాంబాబు, జమ్మి యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సోములుకు నివాళి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన టీడీపీ నాయకుడు దొంతగాని సోములు ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతదేహంపై నాయకులు ఆపార్టీ పతాకాన్ని కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, రోశపతి, సురేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు



నివాళులర్పిస్తున్న నాయకులు

సూర్యాపేట అర్బన్ : మాజీ ఎంపీ గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను జిల్లా విద్యుత్ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నేతకాని వెంకన్న, విద్యుత్ అధికారులు, విద్యుత్ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బస్సు నడిపించాలి

అర్వపల్లి : అర్వపల్లి నుంచి ఉదయం వేళలో మాత్రమే హైదరాబాద్‌కు బస్సులు నడుస్తున్నాయని, సాయంత్రం వేళలో కూడా ఒక బస్సును హైదరాబాద్‌కు నడిపించాలని సీపీఎం డివిజన్ సీనియర్ నాయకుడు కొప్పోజు యాదగిరి ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం అర్వపల్లిలో విలేకరులతో మాట్లాడారు. ఈ ప్రాంతం నుంచి సాయంత్రం వేళలో కూడా అనేకమంది హైదరాబాద్‌కు వెళ్తుంటారని అన్నారు. ఆర్టీసీ అధికారులు సర్వే చేసి సాయంత్రం వేళలో బస్సును హైదరాబాద్‌కు నడిపించాలని విజ్ఞప్తిచేశారు.

ఉన్నత విద్యకు పేదరికం అడ్డురాకూడదు

మిర్యాలగూడ : విద్యార్థుల ఉన్నత చదువుకు పేదరికం అడ్డురాకూడదని ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్ అన్నారు. వీర్లపాలెం గ్రామానికి చెందిన పానుగోతు ధనలక్ష్మీ పాండిచ్చేరి ఎస్ఐటీ కళాశాలలో చదవడానికి గానూ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు కొత్త రాఘవేంద్రప్రసాద్ రూ.15వేల ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడిని అభినందించారు. మున్ముందు కూడా రాఘవేంద్రప్రసాద్ ఇలాంటి సేవలు మరిన్ని చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, కొండా లక్ష్మణ్ పాల్గొన్నారు.

నిలిచిన కోర్టు భవన నిర్మాణం

- బిల్లుల చెల్లింపులో ప్రభుత్వ నిర్లక్ష్యం
- పనులు మధ్యలో వదిలేసిన కాంట్రాక్టర్
- పాత భవనాల్లో సౌకర్యాలు కరువు



అసంపూర్తిగా కోర్టు భవనం

కోదాడ : మున్సిపల్ కేంద్రంలో నిర్మిస్తున్న నాలుగు కోర్టుల సంబంధించిన భవన సముదాయ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. రూ.25కోట్ల వ్యయంతో నాలుగు అంతస్తులతో నిర్మిస్తున్న భవనం త్వరలోనే పూర్తవుతుందని, ఆశపడ్డ న్యాయవాదులు, కక్షిదారులు ఆశలు ఇప్పట్లో తీరే అవకాశం లేకుండా పోయింది. భవన నిర్మాణ పనులు సగం పూర్తి చేసినప్పటికీ ఒక్క బిల్లు కూడ ఇవ్వలేదని, ఇక తాను అప్పులు తెచ్చి భవనం కట్టలేదని కాంట్రాక్టర్ నాలుగు నెలల క్రితం పనులు నిలిపివేశాడు. ప్రభుత్వం బిల్లులు ఎప్పుడు ఇస్తుందో, భవన నిర్మాణ పనులు మళ్లీ ఎప్పుడు ప్రారంభమవుతాయో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

పాత భవనంలో ఇబ్బందులు

కోదాడలో ప్రస్తుతం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, అడిషినల్ మెజిస్ట్రేట్‌కోర్టు1, 2తో పాటు సబ్‌కోర్టులు ఉన్నాయి. ఈ నాలుగు కోర్టుల్లో ఏ ఒక్కదానికి సొంత భవనం లేదు. జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు, సబ్ కోర్టు సమభావన సంఘం భవనంలో, అడిషినల్ కోర్టులు పురాతన ఎన్ఎస్‌పీ గెస్ట్‌హౌస్‌లో కొనసాగుతున్నాయి. ఇక కోర్టు రికార్డులను భద్రపరచడానికి కనీస సౌకర్యం లేకపోవడంఓతో సెక్షన్ కార్యాలయాలను సమీపంలో ఉన్న ఎంపీడీఓ కార్యాలయంలో కొనసాగిస్తున్నారు. ఈ భవనాలన్ని చిన్నవిగా, పురాతనమైనవి కావడంతో న్యాయవాదులతో పాటు, కక్షిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగడానికి మంచినీరు, మూత్రశాలలు లేక కోర్టు పనుకు వచ్చే మహిళలతో పాటు మహిళా న్యాయవాదులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ముందుకు సాగని పనులు

15ఏళ్ల క్రితం కోదాడలో జూనియర్ సివిల్ జడ్జి భవనం నిర్మించారు. ఆ నిర్మాణంలో నాణ్యత పాటించకపోవడంతో ఐదేళ్ల క్రితం కూలిపోయింది. దీంతో ఖాళీ చేసి ఆ కోర్టును సమభావన సంఘం భవనంలోకి మార్చారు. గడిచిన ఐదేళ్లుగా కోర్టు అందులోనే కొనసాగుతోంది. పాత భవనం కూల్చివేసి దాని స్థానంలో రూ.25కోట్ల వ్యయంతో కొత్త భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఏడాది క్రితం కాంట్రాక్టర్ పనులు మొదలు పెట్టాడు. రెండు అంతస్తుల నిర్మాణం పూర్తి చేశారు. కాని ఒక్క రూపాయి కూడా బిల్లు రాకపోవడంతో నాలుగు నెలల క్రితం నిర్మాణ పనులు పూర్తిగా నిలిపివేశాడు. ఇప్పటికే కోట్ల రూపాయలు అప్పుగా తెచ్చానని వడ్డీలు కట్టలేకపోతున్నానని, బిల్లులు వచ్చే వరకు పనులు మొదలు పెట్టేదే లేదని కాంట్రాక్టర్ పేర్కొంటున్నారు.

ప్రభుత్వం వెంటనే బిల్లులు చెల్లించాలి



కోదాడలో ప్రస్తుతం నాలుగు కోర్టులున్నాయి. ఒక్కదానికి కూడా సొంత భవనంలేదు. పూరాతన భవనంలో కోర్టులు నడుస్తున్నాయి. గాలి వెలుతురు కూడా రావడం లేదు. న్యాయవాదులు, కక్షిదారులు కూర్చొవడానికి కూడా స్థలం లేదు. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ నిలబడాల్సి వస్తుంది. ప్రభుత్వం వెంటనే కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించి పనులు మొదలయ్యే విధంగా చూడాలి.

– నాళం రాజన్న, న్యాయవాది

లక్ష్మి ఆశయ సాధనకు కృషి చేయాలి



మాట్లాడుతున్న పోటు రంగారావు

గరిడేపల్లి : ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు పారెల్లి లక్ష్మి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కోటేశ్వర్‌రావులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆమె సభను పారెల్లి సునిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. గ్రామంలో పార్టీ కార్యకర్తగా మహిళా సంఘం నాయకురాలుగా చురుకైన పాత్ర పోషించిందన్నారు. సమాజ మార్పు కోసం నిర్వహించే ఉద్యమాల్లో తాను సైతం అంటూ తన వంతు పాత్రను పోషించిందన్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, పారెల్లి నాగయ్య, నరసింహారావు, పోటు దుర్గారావు, వెంకటేశ్వరరావు, సంతోష, లక్ష్మి, మల్లయ్య, కనకరావు, అబ్రహం, రవి, గోపాల్‌రావు, అర్జున్‌రావు, నాగేష్, కిషోర్, బొల్లె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థుల గెలుపునకు కార్యకర్తలు కష్టపడాలి



మాట్లాడుతున్న బసవయ్య

చిలుకూరు : సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపునకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని బీజేపీ మండల ఎన్నికల కన్వీనర్ తిపిరిశెట్టి బసవయ్య అన్నారు. ఆదివారం చిలుకూరులో నిర్వహించిన ఆ పార్టీ మండల సమావేశంలో మాట్లాడారు. జెడ్పీటీసీకు పోటీ చేసే అభ్యర్థుల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఓరుగంటి కిట్టు, మండల పార్టీ అధ్యక్షుడు పారెల్లి మహేష్, జిల్లా, మండల నాయకులు బత్తిని శ్రీనివాస్, మోదుగు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీను, రామినేని నరసింహారావు, అనిల్, సతీష్, సుదర్శన్, భూషయ్య, కట్టికోల వెంకన్న, మోదుగు కృష్ణారెడ్డి, సురేష్, మహేష్, పాండు నాయక్, రవి, ఎల్లయ్య పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక



అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయురాలు ప్రసన్న కుమారి

గరిడేపల్లి : ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని గడ్డిపల్లి ఆదర్శ పాఠశాలకు చెందిన జె. ప్రసన్నకుమారిని గ్లోబల్ జ్ఞాన్ అకాడమీ కడప ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేశారు. ఆదివారం ఆ అవార్డును ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1390మంది దరఖాస్తుల నుంచి 20మంది ఉపాధ్యాయులను తుగి జాబితాకు ఎంపిక చేసినట్లు తెలిపారు. వారిలో జ్యూరీ ఎంపిక చేసిన టాప్10 ఉత్తమ ఉపాధ్యాయులలో తను ఉన్నట్లు తెలిపారు. తన ఆవిష్కరణాత్మక బోధన విధానాలు, విద్యా నాయకత్వం, విద్యార్థి కేంద్రీయ అభ్యాసంపై కట్టుబాటు కారణంగా ఈ గుర్తింపు లభించినట్లు పేర్కొన్నారు. ఈ అవార్డు తెలంగాణ మోడల్ స్కూళ్లకు, జిల్లా విద్యా వర్గాలకు గర్వకారణమన్నారు.

ధ్వంసమైన కల్వర్టు



వరద ఉధృతికి ధ్వంసమైన పెద్ద చెరువు వాగు కల్వర్టు

మోతె : వానాకాలం సీజన్‌లో భారీ వర్షాలు వచ్చి అలుగు వరద ఉధృతికి కల్వర్టులు శిథిలావస్థలోకి చేరాయి. మండల పరిధిలో రావిపహాడ్ గ్రామానికి చెందిన పెద్ద చెరువు అలుగు మత్తడి తొక్కడంతో నెలల తరబడి నీటి వరద చేరింది. దీంతో అలుగు వరదకు అడ్డంగా గూనలతో నిర్మించిన సీసీ కల్వర్టులు శిథిలావస్థలోకి చేరుకొని వరదకు కొట్టుకుని పోయాయి. ధ్వంసమైన ఈ కల్వర్టులను దాటి అవతలి ఒడ్డుకు వెళ్లాలంటే ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వరదకు కొట్టుకుపోయిన సిమెంట్ గూనలు, సీసీ పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తెలంగాణ ఉద్యమకారుడికి ఎమ్మెల్యే నివాళి



అర్వపల్లిలో కృష్ణమూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్, తదితరులు

అర్వపల్లి : అర్వపల్లికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జ్ దిర్శనపు కృష్ణమూర్తి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆదివారం అర్వపల్లిలో నిర్వహించిన ఆయన సంతాప కార్యక్రమంలో ఎమ్మెల్యే సామేల్ పాల్గొని నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో డీసీసీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, దరూరి యోగానందచారి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, శిగ నసీర్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అవిలయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ వెంకన్న, ఏఎంసీ డైరెక్టర్ బైరబోయిన సైదులు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, దబ్బేటి యాదగిరి, తెంగాణ ఉద్యమకారులు లింగంపల్లి రమణ, దడిపల్లి వెంకట్, పంది యాదగిరి, అలువాల వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

మిల్లర్స్ అసోసియేషన్ కార్యవర్గానికి సన్మానం

వేములపల్లి : మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని మండలంలోని శెట్టిపాలెంలో దాక్షాయని ఫుడ్ ప్రొడక్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన కార్యవర్గ నాయకులకు పూలమాలలు, శాలువాలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో నూతన అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కార్యదర్శులు భోగవెల్లి వెంకటరమణచౌదరి, ఉపాధ్యక్షుడు రామశేఖర్, కోశాధికారి గందె రాము, కార్యదర్శి ధనుంజయ, దాక్షాయని ఫుడ్ ప్రొడక్ట్ యాజమాన్యం రమణ, చలమారెడ్డి, తిరుపతిరావు, గోపి, సురేందర్, రవి, పాల్గొన్నారు.

ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు సన్మానం



నేరేడుచర్ల : డీఎస్పీ ఉద్యోగం పొందిన రాహుల్‌ను, తల్లిదండ్రులను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : ఇటీవల విడుదలైన గ్రూప్–1 పరీక్షల్లో డీఎస్పీగా ఎంపికైన దాసరి శ్రీనివాస్–సరితల కుమారుడు దాసరి రాహుల్‌ను ఆదివారం నేరేడుచర్లలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ సభ్యులు మాట్లాడారు. చిన్న వయస్సులోనే గ్రూప్–1లో ఉత్తీర్ణతను సాధించడం అభినందనీయమన్నారు. రాహుల్ పట్టుదల, క్రమశిక్షణతో లక్ష్యాన్ని అధిగమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్లు బట్టు మధు, చల్లా ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్‌కె యూసుఫ్, కోశాధికారి నాగేశ్వర్‌రావు, కొణతం సీతారాంరెడ్డి, రంగారెడ్డి, రావులపల్లి ప్రసాద్, సుంకరి క్రాంతికుమార్, కందిబండ శ్రీనివాస్‌రావు, బాల వెంకటేశ్వర్లు, శంకరాచారి, రణపంగ నాగయ్య, చింతమళ్ల సైదులు, రాంబాబు ఉన్నారు.

ఏఎస్ఓ ఉద్యోగం సాధించిన సురేశ్‌కు సన్మానం



సురేశ్‌ను సన్మానిస్తున్న యువత, గ్రామపెద్దలు

మునగాల: గ్రూపు–2 ఫలితాల్లో మండలంలోని నేలమర్రి గ్రామానికి చెందిన బచ్చలకూరి సురేష్ ఏఎస్ఓగా ఉద్యోగం సాధించాడు. ఆదివారం గ్రామానికి చెందిన యువకుల శాలువాతో సురేశ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలవురు యువత మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టిన సురేష్ అకుంఠిత దీక్షతో చదివి ఉద్యోగం సాధించాడని, ఆయనను యువకులు ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్‌లో గ్రామం నుంచి అనేకమంది ఉన్నత ఉద్యోగాలు సాధించేందుకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన బచ్చలకూరి రాంబాబు, బి.అశోక్, బి.వెంకటేశ్వర్లు, ఆర్.రమేష్, బి.రామ్‌చరణ్, బి.సురేందర్, సికిందర్, సుందర్, ఎం.మణిదీప్, కె.నవదీప్, బి.సైదులు , బి.గోపి, బి.చరణ్, బి.చంటి పాల్గొన్నారు.

మాజీ మంత్రి దామోదర్ రెడ్డికి నివాళి

చివ్వెంల : చివ్వెంల మండల పరిధిలోని వల్లభాపురంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోగాదాల లక్ష్మణ్‌గౌడ్, కుంభం లక్ష్మయ్య, మోగాదాల లింగయ్య, మోగా దాల వెంకన్న, భూతం కర్ణాకర్, భూతం నర్సయ్య, సైదులు, ఆంజనేయులు, నాగరాజు, శ్రీనివాస్, అజ్జు, సాగర్, రామరాజు, పరశురాములు, సందీప్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చివ్వెంల : వల్లభాపురంలో ఆర్డీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి



మాట్లాడుతున్న ముస్కు శ్రీనివాసరెడ్డి

అనంతగిరి : సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పాలారంలో ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలు సూచించారు. ఈ సమావేశంలో పాలారం ఎంపీటీసీ అభ్యర్థిగా తేజావత్ వీరన్నను ఎంపిక చేసినట్లు తెలిపారు. అనంతరం ఆ ఆపార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మట్టపల్లి రామకోటయ్య గౌడ్, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు, ముస్కు మధుసూధన్ రెడ్డి, హట్యానాయక్, మాదాసు భిక్షం, కుమ్మరి గురవయ్య, ఎస్‌డీ సైదా, షరీఫ్, ఎస్‌డీ హుస్సేన్, పరశురాములు, మొక్క కాశయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తితో భగవంతుడిని ప్రార్థించాలి



భగవద్గీత ప్రచారకులు ప్రభూజీ హిషికేశ దాస్, దాతలను సన్మానిస్తున్న సత్సంగ్ నిర్వాహకులు

హుజూర్‌నగర్ : భగవంతుడిని సంతృప్తి పరిచే మార్గం భక్తి మాత్రమే అని ఇస్కాన్ టెంపుల్ (హైదరాబాద్) భగవద్గీత ప్రచారకులు ప్రభూజీ హిషికేశ దాస్ అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో భగవద్గీత సత్సంగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భవద్గీత తొమ్మిదో అధ్యాయంపై ప్రసంగంచారు. భగవంతుడిని సంతృప్తి పరచడం కేవలం భక్తి వల్లనే సాధ్యం అవుతుందని చెప్పారు. భగవంతుడికి ప్రేమతో, భక్తితో ఓ పత్రం, ఓ పుష్పం, ఓ ఫలం సమర్పించినా సరే సంతృప్తి చెందుతారని తెలిపారు. భగవంతుడితో పాటు ప్రతి ఒక్కరిపై ప్రేమ, ఆప్యాయత కలిగి ఉండాలని, ఇతరులకు సాయం చేసే గుణం కలిగి ఉండాలన్నారు. తొలుత ప్రభుజీ హిషికేశ దాస్, స్టేజీ, ప్రసాద వితరణ దాత గుండా జ్యోతి శ్రీనివాస్, కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు మట్టపల్లి శ్రీమన్నారాయణ, ఆత్కూర్ ఆంజనేయులు, బొగ్గవరపు రాధ, పెండ్యాల నాని, ఉస్తేపల్లి చంద్రం, సతీష్, కొత్త శ్రీను, బూరుగు శ్రీను, వెంకటలక్ష్మి, పాండు, ఏలూరు రాంబాబు, చిల్లంచర్ల ఆనంద్, జూలకంటి ఉపేందర్, మట్టపల్లి సత్యనారాయణ, పలువురు మహిళలు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తుకు సిద్ధం



మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు కృష్ణారెడ్డి

అనంతగిరి : సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమతో కలిసి వస్తే పొత్తుకు సిద్ధమని లేదంటే ఒంటరి పోరుకు సిద్ధమని సీపీఐ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. మండల పరిధిలోని శాంతినగర్‌లో మండల కౌన్సిల్, శాంతినగర్ గ్రామశాఖల ఆధ్వర్యంలో ఆ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బద్దం కృష్ణారెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న శాఖలో కాంగ్రెస్ పార్టీతో అభ్యర్థుల ఖరారుపై చర్చిస్తామని, చర్చలు సఫలీకృతం కాకపోతే ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో శాంతినగర్, లకారం, బొజ్జగూడెంతండా, అనంతగిరి మొగలాయికోటలలో పొత్తు లేకపోయిన ఒంటరిగా పోటికి తీర్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి యరసాని రవి, దేగ వీరన్న, నీలం నాగభద్రం, వాక పుల్లారెడ్డి, బత్తిని వీరబాబు, షేక్‌లాలు, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడాలి



బైక్ యాత్ర నిర్వహిస్తున్న ప్రభాకర్

నూతనకల్ : డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సామాజిక కార్యకర్త, ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జనచైతన్య బైక్ యాత్రలో భాగంగా ఆదివారం మిర్యాల గ్రామంలోని వారసంతలో ప్రజలకు మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువత మత్తుపదార్థాలకు అలవాటు కావడం వల్ల ఆరోగ్యం చెడిపోవడంతోపాటు భవిష్యత్ ఆగమవుతుందని అన్నారు. దసరా సెలవుల్లో వివిధ జిల్లాల్లో బైక్ ద్వారా 2300 కిలో మీటర్లు పర్యటించి ప్రజలకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై వివరించినట్లు తెలిపారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి భవిష్యత్ కాపాడుకోవాలన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



మునగాల : ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మఠంపల్లి : స్నేహితుడికి ఆర్థిక సాయం అందజేస్తున్న శ్రీనివాస్

మునగాల : మండలంలోని నరసింహులగూడెంలో బీఆర్ఎస్ గ్రామశాఖ నాయకులు షేక్ బాలసైదా మృతి పార్టీకి తీరనిలోటని గ్రామశాఖ అధ్యక్షుడు షేక్ నాగులమీరా అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందడంతో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సహకారంతో బాలసైదా కుటుంబానికి రూ.35,500 ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు. అనంతరం నాగులమీరా మాట్లాడుతూ బాలసైదా కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ప్రమీల, నాయకులు మంగయ్య, లక్ష్మీనారాయణ, సుధాకర్‌రెడ్డి, హనుమయ్య, కోటేష్, శ్రీనివాస్, రాంబాబు, వెంకటేశ్వర్లు, నవీన్, లింగస్వామి, నగేష్, గోపిరెడ్డి, సందీప్, హరీష్, సతీష్, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రమైన మఠంపల్లిలోని వీవీ హైస్కూల్‌లో 30ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న బాల్యస్నేహితుడు అక్కినేపల్లి నరసింహచారి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆదివారం ఈ విషయం తెలుసుకున్న స్థానిక స్నేహితుడు, కళాకారుడు, స్పందన సాహిత్యకళావేదిక అధ్యక్షుడు కర్ల శ్రీనివాస్ బాల్య స్నేహితుడు నరసింహాచారి ఇంటికి వెళ్లి రూ.5వేలు ఆర్థిక సాయం అందించాడు. దీంతో బాధితుడి కుటుంబ సభ్యులతోపాటు బాల్య స్నేహితులు శ్రీనివాస్‌ను అభినందించారు.